ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 04.05.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. **ప్రధాన మంత్రి నరేంద్ర మోది ఈరోజు వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ APసింగ్ తో సమావేశమయ్యారు.**
2. **ప్రపంచ భూ సంస్కరణల చర్చలు రేపటి నుంచి వాషింగ్టన్ లో ప్రపంచ బ్యాంకు లో జరుగుతాయి. మన దేశానికి చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొంటుంది.**
3. ఆయుధాలు విడనాడనిదే మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.
4. IPL క్రికెట్ లో ఇంకోద్దిసేపట్లో ధరం శాలాలో జరిగే పంజాబ్ కింగ్స్ లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడుతుంది

..............................

**PM - AIR FORCE CHIEF:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ను న్యూఢిల్లీలోని తన నివాసంలో కలుసుకున్నారు. పెహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం భారత పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో జరిగిన ఈ సమావేశం ప్రాముఖ్యత సంతరించుకుంది.

Nsd

**DEFENCE MINISTERS-MEET:** రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ రేపు న్యూఢిల్లీలో జపాన్ రక్షణ మంత్రి జనరల్ నక్క టానితో సమావేశం అవుతారు ఈ సమావేశం సందర్భంగా ప్రస్తుత ప్రాంతీయ అంతర్జాతీయ భద్రత పరిస్థితి గురించి వారు చర్చించి ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని

మరింత విస్తృతం చేసే విషయం గురించి చర్చిస్తారని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. భారత జపాన్ దేశాల మధ్య చిరకాలంగా ఉన్న మైత్రి 2014లో ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా రూపాంతరం చెందిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది. ఇద్దరూ రక్షణ మంత్రులు సమావేశం కావడం గత ఆరు నెలల కాలంలో ఇది రెండవసారి ఆసియాన్ డిఫెన్స్ మినిస్టర్స్ మీటింగ్ ప్లస్ సందర్భంగా గత ఏడాది నవంబర్లో వారు సమావేశం అయ్యారు.

Nsd

**GADKARI :** తెలంగాణాలో దాదాపు 6 వేల 280 కోట్ల రూపాయల వ్యయంతో 285 కిలోమీటర్ల పొడవున నిర్మించిన జాతీయ రహదారులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రేపు ప్రారంభిస్తారు. రేపు ఉదయం ఆసిఫాబాద్ జిల్లా లోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద నాలుగు వరసల జాతీయ రహదారి - 363 ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు. సాయంత్రం హైదరాబాద్లో అంబర్ పేట, BHEL వంతెన లను నితిన్ గడ్కరీ ప్రారంభించి అంబర్ పేట్ లో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు 300 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆరు వరుసల రహదారిని కూడా ప్రారంభిస్తారు.

Nsd

**ICAR rice:** భారత వ్యవసాయ పరిశోధన సమితి రూపొందించిన జీనోమ్ జన్యు మార్పిడి చేసిన బియ్యం రకాలను వ్యవసాయ మంత్రి శివరాజు సింగ్ చౌహాన్ ఈరోజు విడుదల చేశారు. మన దేశంలో ఇవి తొలి రెండు జీనోమ్ ఎడిటెడ్ బియ్యం రకాలు. ఈ రెండు రకాల వల్ల వరి ఉత్పత్తి ఖర్చు తగ్గి, దేశంలో ఉత్పాదన పెరుగుతుందని ఆయన చెప్పారు భారత వ్యవసాయ పరిశోధన సమితి తన పరిశోధన ఫలాలను నేరుగా రైతులకు అందిస్తుందని ఆయన చెప్పారు.

Nsd

**INDIA LAND REFORM:** భౌగోళిక భూ సంస్కరణ చర్చలు వాషింగ్టన్ లోని ప్రపంచ బ్యాంకులో రేపు ప్రారంభం కానున్నాయి ప్రపంచ బ్యాంకు సదస్సు 2025 మూడో రోజులపాటు జరగనుంది పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి వివేక భరద్వాజ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి భారత ప్రతినిధి బృందం ఈ సదస్సులో పాల్గొని మనదేశంలో గొప్ప పరివర్తనకు దోహదం చేసిన స్వామిత్వ పథకం గురించి గ్రామమనచిత్ర వేదిక గురించి వివరిస్తుంది. ఈ ఏడాది ప్రపంచ బ్యాంకు సదస్సు వాతావరణంలో మార్పులకు కార్యాచరణ కోసం భూమి పైన అదుపు అవగాహన నుంచి ఆచరణ వరకు అనే ఇతివృత్తంతో జరుగుతుంది. భూమికి సంబంధించి భౌగోళిక నాయకులు విధాన నిర్ణేతలు నిపుణులు అభివృద్ధి భాగస్వాములు ఈ సదస్సులో పాల్గొని భూ పరిపాలన వ్యవస్థలను సుస్థిర అభివృద్ధి కోసం ఆధునికీకరించడం వాతావరణం పట్ల స్పందించే పాలన వ్యవస్థను రూపొందించడం గురించి చర్చలు జరుపుతారు గ్రామీణ ఆస్తులకు డ్రోన్ జియో స్పెషల్ సాంకేతిక పరిజ్ఞానం ప్రాపర్టీ కార్డుల సహాయంతో చట్టబద్ధమైన యాజమాన్యం కల్పించే స్వామిత్వ పథకం గురించి మన దేశ ప్రతినిధి బృందం ఈ సదస్సులో వివరిస్తుంది ఇంతవరకు 1,60,000 గ్రామాల్లో రెండున్నర కోట్ల మందికి పైగా ఈ ప్రాపర్టీ కార్డులను జారీ చేశారు.

Nsd

**WAVES – JAJU:** waves సదస్సులో పాల్గొన్న ప్రతి ప్రతిభావంతుడైన వ్యక్తి అత్యుత్తమ విజయాలు సాధించిన సితారగా ఆవిర్భవించారని కేంద్ర సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు ముంబైలో జరుగుతున్న వేవ్స్ సదస్సులో ఒక సాంస్కృతిక కార్యక్రమాల్లో మాట్లాడుతూ ఆయన క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ పాల్గొన్న సంగీత విద్వాంసులు తమ ప్రదర్శన ద్వారా భారత సంస్కృతిక సారాన్ని ప్రదర్శించగలిగారని చెప్పారు అన్ని సంగీతం పోటీల్లో విజేతలను భవిష్యత్తులో అంతర్జాతీయ పర్యటనలకు తీసుకువెళ్లి పెద్ద సంస్థలతో అంతర్జాతీయంగా ప్రదర్శన జరిపేందుకు అవకాశాలు కల్పిస్తామని ఆయన చెప్పారు వేవ్స్ విశిష్టమైన విలక్షణమైన ప్రతిభాను వెలికి తీసేందుకు తోడ్పడిందని భౌగోళిక వేదికపై మన ఉనికిని మరోసారి నమోదు చేసుకుని ఎందుకు అవకాశం కలిగిందని ఆయన అన్నారు

పెట్టుబడి వ్యాపారం కళలు, సంస్కృతి మొదలైన వాటికి ఒక  waves ఒక అద్భుతమైన వేదిక అని పెట్టుబడి, వాణిజ్యం, కళ సంస్కృతికి ఒక ప్రజా ఉద్యమంగా రూపొందిందని చేప్పారు.

**[ SB - SANJAY JAJU 2**

Nsd

**SHAH- SANSKRIT EVENT**: భారతీయ విజ్ఞానం సంస్కృత భాషలోనే నిక్షిప్తమై ఉన్నందువల్ల దేశంలో ప్రతి ఒక్కరూ సంస్కృత భాషను నేర్చుకుని వాడాలని కేంద్ర హోం మంత్రి AMIT SHAH ఈరోజు చెప్పారు సంస్కృత భాష ప్రపంచ సమస్యల పరిష్కారానికి తోడ్పడగలరని ఆయన అన్నారు. సంస్కృత భారతి సంస్థ ఆధ్వర్యంలో 1000 ఎనిమిది సంస్కృత భాష శిబిరాల నిర్వహణ పూర్తయిన సందర్భంగా ముగింపు కార్యక్రమంలో న్యూఢిల్లీలో మాట్లాడుతూ ఆయన సంస్కృత భాష ప్రపంచంలో అనేక భాషలకు మాతృభాష అని అన్నారు దేశంలో సంస్కృత భాష అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది అని చెప్పారు. . సంస్కృత భారతి సంస్థ దేశ రాజధానిలో ఏప్రిల్ 23 ఈనెల మూడో తేదీ మధ్య ఎనిమిది సంస్కృత భాషా శిబిరాలను నిర్వహించిందని 25 వేలమంది ఈ శిబిరాల్లో పాల్గొని సంస్కృత భాషలు నేర్చుకున్నారని ఆకాశవాణి విలేకరి తెలుగు చేసన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా బీజేపీ ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచిదేవ ఢిల్లీ విశ్వవిద్యాలయం చాన్సులర్ ప్రొఫెసర్ యోగేష్ సింగ్ మొదలైన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**SB- AMIT SHAH- SENT TO GNR]**

Nsd

**BANDI SANJAY:** ఆయుధాలు విడనాడనిదే మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్లో ఈ రోజు విలేకరులతో మాట్లాడుతూ ఆయన తుపాకులు పట్టుకుని అమాయక ప్రజలను

హతమార్చే వారితో చర్చల ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. వామపక్ష తీవ్రవాదులు పోలీస్ ఇన్ఫార్మర్లన్న నెపంతో అనేకమంది అమాయక గిరిజనులను హతమార్చారని ఆయన చెప్పారు. పాస్పోర్టు లేని విదేశీయులను గుర్తించి స్వదేశానికి తిరిగి పంపుతున్నామని కూడా ఆయన తెలియజేశారు. కుల గణనకు సంబంధించి కేంద్రం తీసుకున్న నిర్ణయం చారిత్రత్మకమని కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు నరేంద్ర మోడీ ప్రభుత్వం జరపనున్న కుల గణనకు ఎటువంటి పోలిక లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ జరిపిన కులగణన వెనుకబడిన తరగతులకు తీవ్రమైన అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు.

Nsd

**EC- APP:** ఎన్నికలకు సంబంధించిన భాగస్వాములు అందరికీ పనికి వచ్చే విధంగా ఒకే యాప్ ను ఎన్నికల కమిషన్ త్వరలో ప్రారంభించనుంది వన్ స్టాప్ వేదిక అయిన ఈసీఐ నెట్ ద్వారా ప్రస్తుతం ఎన్నికల కమిషన్ వాడుతున్న మొబైల్, వెబ్ యాప్ లలో 40కి పైగా ఒకే వేదిక పైకి వస్తాయని, కళాత్మకంగా ఉండే యూజర్ ఇంటర్ ఫేస్, మరింత సరళతరం చేసిన యూజర్ సౌకర్యాల ద్వారా ఒకే చోట ఎన్నికల సంబంధించిన అన్ని కార్యకలాపాల వివరాలు, సౌకర్యాలను పొందవచ్చునని ఎన్నికల కమిషన్ తెలియజేసింది. ఈసీఐ నెట్ యాప్ ద్వారా తమ డెస్క్ టాప్ ,స్మార్ట్ ఫోన్ల ద్వారా ఎన్నికల కు సంబంధించిన వివరాలను కూడా వినియోగదారులు అందుకోగలుగుతారు.

Nsd

**VP-KARNATAKA VISIT:** ఉపరాష్ట్రపతి Jagdeep Dhankhar రేపు కర్ణాటకలో పర్యటిస్తారు. ఉత్తర కన్నడ జిల్లాలోని సిర్సి లో College of Forestry లో ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు.

Nsd

**REV IPL:** IPL క్రికెట్ లో ఇంకోద్దిసేపట్లో ధరం శాలాలో జరిగే పంజాబ్ కింగ్స్ లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడుతుంది.

Nsd